రుక్మిణి దేవి సీమంతము

SLNO: 731.

శ్రీరస్తు.

స్త్రీల కత్యంతోపయోగంబుగ
ప్రాచీన కవి పుంగవులచే
రచియింపఁబడిన

రుక్మిణీదేవి సీమంతము.

ఇయ్యది
పోతాప్రగడ వేంకటరత్నమ్మ గారిచే
విశాఖపట్టణమందు
శ్రీశారదామకుట ముద్రాక్షరశాలలో
ముద్రింపించి ప్రకటింపంబడియె.
500 కాపీలు.

వెల 1 అణా.

VIZAGAPATAM:
Printed by A, Venkatareddy, at the S. S. M. Press.
1897.

శ్రీరస్తు.

స్త్రీల కత్యంతోపయోగంబుగ
ప్రాచీన కవి పుంగవులచే
రచియింపఁబడిన

రుక్మిణీదేవి సీమంతము.

ఇత్యాది

పోతాప్రగడ వేంకటరత్నమ్మగారిచే

విశాఖపట్టణమందు
శ్రీ శారదామకుట ముద్రాక్షరశాలలో
ముద్రింపించి ప్రకటింపఁబడియె.

వెల 1 అణా.

VIZAGAPATAM.

Printed by A. Venkatareddy, at the S. S. M. Press.

1897.

శుభమస్తు.

రుక్మిణీ దేవి సీమంతము.

శ్రీకృష్ణుని రాణికినీ శ్రీరుక్మిణిదేవికినీ। ఇంతికి గర్భపు చిన్నెలు వింతలుగా గైకొనెనూ। ఒక్కలింతలుఘనమాయెను శ్రీకాంతుని రాణికినీ। చేకొని గోడలమృత్తిక భక్షింపుచునుండే। అన్నముయించుకతినదూ ఆకలిపలుమారనదూ। పట్టెడి దర్భెడిగైకొని నెలతరో ప్రొద్దులుబుచ్చూ। శుభకంఠము సన్నమాయెను శుభకోమలాంగికనిప్పుడూ। స్వారపు ఫలములమీదనె కోరిక లగ్గలమాయే। ఆవలింతలు ఘనమాయెను శ్రీకాంతుని రాణికినీ। పణతీపటిమంచముపై పలుమారూ పవళించూ। ఆచందము గని చెలులూ యింతికి తామిట్లనిరీ। నీవున్నా విధములు మరి మాకేమీ తెలిసుండవు। అన్నము నించుకతినవూ ఆకలి పలుమారనవూ। పట్టెడి దర్భెడి గైకొని నెలతరో ప్రొద్దులు బుత్తూ। శుభకంఠము సన్నమాయెను శ్రీలక్ష్మిరానీకూ। శ్రీకృష్ణుడు విన్నా మరికోపించునో యేమనునో। ముగిదె నీవు నీళ్ళోసుకు మునుకొని మూడు నెలలాయే। ఇంతికి గర్భము నిజమని యెంతో సంతోషించ్రీ। ఎంతో సంతోషించీ యశోదకు నెరిగించ్రీ। మీకోడలివిధములు మరిమాకేమని తెలిసుండవు। అన్నము నించుకతినదూ ఆకలి పలుమారనదూ। పట్టెడిదర్భెడిగైకొని నెలతరో ప్రొద్దులుబుచ్చూ। శుభకంఠముసన్నమాయెను శుభకోమలాంగికినిప్పుడూ। స్వారపుఫలములమీదనె కోరికలగ్గలమాయే। ఆపలుకులువిని దేవకియెంతో సంతోషించే। తన

ముద్దూకోడలినీతనవగ్గర బిలచుకొనీ। కుచములనందముకులగిరులూ
హేమకలశమ్ములఁబోలూ। బింబము పాండురవర్ణముబోలున్నదిని
జమనెనూ। కావలసినవస్తువులూ ప్రేమతో తా దెప్పించీ। కావలసి
నవస్తువులూ చెయమని చెలులకు జెప్పే। అంతటజెలులతో రుక్మి
ణి బంగరు మేడలకేగే । సంపెగ తైలము రుక్మిణి దేవికినీ శిరసం
ట్రి । గంధమ్మూ కస్తూరీ కాంతకు నలుగులు బెట్టీ । సుగంధజల
ములరుక్మిణిదేవికి జలకములార్చీ । నిండువన్నె తెల్లోత్తిరి నీరజా
క్షికి వేడుకతో । బంగరు పటుపీతాంబరము కట్టనిచ్చిరి వేడుకలా।
సకియకు తలకురులార్చిరి సంపెంగా విరులానూ । బంగరు మొగలి
రేకులతో పటుసవరములో కొప్పిడీ। ఇరుగడలా సూర్యాచంద్రా
దుల నమరగనిలిపీ। హరిశ్చంద్రాముత్యాలాబొట్టు మెరియగా బె
ట్టిరీ। కెళ్ళించిన ఆణిముత్యాలా బావిలీలుమెరయగనూ। శశిపుష్ప
మరగనుంచెను చంద్రవదనవేడుకతో। మోఘనతీగెలుబెట్టెను ము
ద్దరాలువేడుకలా। ఒడ్డాణంబులు బెట్టెను వైడూర్యంబులు వెలు
గా। ఒత్తులుభుజకీర్తులు సందెటిదండలువెలుగా। పాదంబునయం
దెలు పాయినట్టములూ మెరయగనూ। నెములదుగులపిల్లాణ్యా న
వముద్రికలు మ్రోయగనూ । చిటికెన బొద్దులు బెట్టెను శ్రీరు
క్మిణి తనవేళ్ళా । పంచరత్నంబుల బటువులు పంకజాక్షీ ధరి
యించీ। కస్తూరితిలకముదీర్చెను కమలాక్షితననుదుటా। సోగకన్ను
లనఁన్నప్రకాటుకలమరగదీర్చే। చేడెకుచంద్రాకావీరవికెదొడగి
రినేడుకతో। శృంగారంబులుజేసిరిశ్రీరుక్మిణిదేవికినీ। అంగనముంద
రబంగరుపళ్లెరములు దెచ్చుంచిరి। దివ్యాన్నంబులు పెకూ్యా పిండి
వంటలుకూరగాయలసూ । పచ్చళ్ళూమొదలైనా పంచభక్ష్యపర
మాన్నములూ। దధిఘృత సూపంబులు వడ్డించిరి యింతులు
నూ। ఆదధిఘృత సూపంబులువడ్డించిరి పణతులనూ। ఆరగించిరిశ్రీ

రుక్మిణి హస్తంబులు గడుకుకొనీ। శ్రీకృష్ణుడు యుండేటీ చిత్తరు
మేడలకేగే। ఇరుగడలా ముత్యాలా చిత్తరవ్వూ పందిళ్ళ్యా। ఇరు
గడలారత్నాలాచిత్తరవుల కిటికీలూ। బంగరుపటువస్త్రముదెచ్చి
పానుపుపైపరగావించీ। పారిజాతకుసుమంబులు పానుపుపై పర
పించీ। పవళించెను శ్రీరుక్మిణి పంకజాక్షి వేడుకతో। అతివలుయి
ద్దరు గూడుకు ఆకులుమడచియ్యగనూ। పడతులు యిద్దరు గూడు
కు పాదమ్ములు బట్టగనూ। వనితలు యిద్దరు గూడుకు వీవనలను
విసరగనూ। ఇందుముఖులెల్లాగూడుకు తమ కొలువులు శాయగ
నూ। పవళించెను శ్రీరుక్మిణి పంకజాక్షి వేడుకతో। అంతటవసుదే
వుడు తన సఖి దాయకు యేతెంచీ। మహి ఆరు నెలలాయెనా
మనరుక్మిణి దేవికినీ। చేడెకుసీమంతమ్ములు శాయగవలెనని పలికే।
శ్రీకృష్ణుడు యేడనుచూ అడిగెనువసుదేవుండూ। ఆరునెలలాయె
నుకృష్ణుడు అంగటికే రాలేదూ। ఏవేళా శ్రీకృష్ణుడు వేలాస్త్రీల
తో యుంటూ। పదియారువేలకు కృష్ణుడు లోలుండై తిరుగుచునుం
డూ। ఒప్పరు యిదినామనసుకు ఒప్పదనుచు తాబలికే। ఆపలుకు
లువినిజనులూ అతిభయపడుతూవెళ్లీ। రాజనగరులన్ని వెదకిరి రా
మకృష్ణుల నపుడూ। సత్యాంగనతో కృష్ణుడు సరసమాడుచునుండ
గనూ। స్తంభాలచాటుననిలచీ కనుసంజ్ఞలుచేయుదురూ। కనుసం
జ్ఞలవారికినిచెలియుసంజ్ఞలజెప్పంపే। భామామణిరో సత్యాభామా
మణిరో వినవే। మనభక్తుడు అక్రూరుడు మనకువిందులమరించే। ఆ
రగించివచ్చేనే అతిశీఘ్రమ్మున నేనూ। మజ్జన భోజనమ్ములకే సజ్జప
రుచుకుయుందుమనెనూ। ఆపలుకులువినిచెలియా పతిముఖమే తా
జూచీ। వేగబోయి రాకృష్ణా వేగపోయిరమ్మనెనూ। తనసతిపలుకు
లకూ చాలాసంతోషించీ। శృంగారమ్ములుఆమెను శ్రీకృష్ణుడు వేడు
కతో। చీనిచీనాంబ్రముగట్టెనుదివ్యమైనసొమ్ములుబెట్టే। శిరస్సునర

త్నకిరీటముధగధగ మెరయఁగనుంచే। వక్షమ్మున శ్రీతులసీవనమాలిక
ధరియించి। కౌస్తుభామణిపతకము కర్ణకుండలమ్ములు మెరయా। మక
రకుండలమ్ములు బెట్టైను పరివీధులు మెరయఁగనూ। శంఖచక్రగజప
ద్మమ్ములు అంబుజచతుర్భుజసఖుఁడూ। బంగరుపువ్వులశాలూ వల్లె
వాటుగావేసే। ఉరమునబంగారూ ఉత్తరజందెము వేసే। చిలుక
చేతబట్టుకొనీ పలికించుచుకుంటూనూ। వేణునాదమ్ముల నాదము
నాదమ్ములనూదుచునూ। నాదమ్ములు విని గోవులు గోపాలకులేతెం
చి। ఢికర్రించుచుతన చెవులా ఢికర్రించుచువింటూనూ। సవ్వచు
గోవులశిరసులుదువ్వచు గోపాలుండూ। వచ్చితండ్రికి మొక్కె
ను వనజాక్షుడు వేడుకతో। పాదపద్మంబులనున్నా తనయుణ్ణి
దీవించి। ఆలింగనంబులు జేసుకు అంబుజాక్షునికిట్లనెనూ। ఏమిరశ్రీ
కృష్ణా యెన్నడుయింటికి రావూ। ఆరునెలలాయెను నీవునా అంగ
టికే రాలేదూ। వేడుకతో కొమాళ్లగని యెటి వేళలాయె రానాతం
డ్రీ। బాలుడవైతిరిగేవు గోపాలకులనుగూడీ। తండ్రిచేత శ్రీకృష్ణుడు
తగుదీవెనలందుకునీ। వచ్చితల్లికిమొక్కెనువనజాక్షుడు వేడుకతో।
పాదపద్మంబులనున్నా తెనయుణ్ణి దీవించి। ఆలింగనంబులు జేసు
కు అంబుజాక్షీ యిట్లనెనూ। ఏమిర శ్రీకృష్ణా యెన్నడు యింటికి
రావూ। ఆరునెలలాయెను నీవునాఅంగటికే రాలేదూ। వేడుకతో
కొమాళ్లనుగని యెటి వేళలాయె రానాతండ్రీ। బాలుడవైతిరిగేవూ
గోపాలకులనుగూడీ। తల్లిచేత శ్రీకృష్ణుడుతగుదీవెనలందుకునీ। మేలి
మైనకనకంపూమేడలవరికే తెంచే। అంతటనత్యాంగనతన కాంత
చెలిని బిలుచుకొనీ। అతివరో వినవే కృష్ణుడు యెచ్చటికేగెనో తా
నూ। అక్రూరుని యింటికివిందులుఆరగించవ తెనానీ। అక్కరొకృ
ష్ణుడుజెప్పి యెకర్డికేగెనో తానూ। హరియెక్కడ నున్నాడో ఆ
వృత్తాంతము తెలియా। అతివేగమ్మునరమ్మని చెప్పంపెనుచెలితానూ।

సత్యాంగనబంపిన చెలియా సరగున తానే తెంచీ। మేలిమైన కనకం
పుమేడలదరికే తెంచే। ఇరుగడలా ముత్యాలా చిత్రరవుల కిటికీలూ।
బంగరుకిటికిల చాటున దాగెను చెలి తానూ। అంతట శ్రీకృష్ణుడు త
నసతి దాయకు నే తెంచే। నిద్రించీయున్నట్టియు నీరజాక్షిని పాడగ
నెనూ। స్త్రీలకు ముఖ్య శృంగారము యెడ ముత్యమ్ములు గలవా।
భూషణమ్ములు గలవింకా భిన్నస్వరములు గలవూ। స్త్రీలకు ముఖ
శృంగారము చూడను తానెన్నడనూ। అతివరు ముఖమున చెమటని
హరి తానప్పుడు దెలసీ। తాగప్పినబంగారూ శాలూ చెంగన దు
డచే। హరి చెమటలు దుడవగానే అతివ తాను మేల్కానెనూ। అ
పరాధములని కృష్ణుని పాదమ్ములకే యొరగే। నవరత్నపు సింహాసన
మ్మున కూర్చుండగ తాబెట్టే॥ లోహాసనమ్మున కృష్ణుని పాదమ్ములు
తాగడిగే। పాదతీర్థమ్ములు తానూ పైజల్లూకొనెనూ। వీవనలను
పుచ్చుకునీ విసరెను తెనపతి కప్పుడూ। పతితేన మోహావస్థన అ
తివ ముఖము తాజూచీ। పసిడి షళాకై నట్టి తెళతెళ నేత్రినిజూచీ। ఇ
న్నాళ్లావలెగాచే ఇంతిరో నీకసియాడీ। నడుమే పోడుగైయున్నది
విడువకయుది యేమనెనూ। అనికృష్ణుడు బలుకగనూ విని రుక్మిణి
సిగ్గుననూ। తలవంచుకు యున్నట్టీ సతికరములు తాబట్టీ। గంధ
మ్మూకస్తూరీ కలపముగాగను జేసీ। ముగిద దొడగిన ముత్యాలారవి
కా మళ్లను తావిప్పే। మేనుగంధము అలదుచునూ మేన గోరు
జల్లుచునూ। ఇన్నాళ్లావలెగాదె ఇంతిరో నీకుచగిరులూ। హేమక
లశమ్ములబోలెటి విచిత్రైయున్నవి యేమే। అనికృష్ణుడు పలుకగనూ వి
నిరుక్మిణి సిగ్గుననూ। తలవంచుకు యున్నట్టీ సతికరములు తాబట్టీ।
గంధమ్మూ కస్తూరీ కలపముగాగను జేసీ। నాతిరో నీనాకరములు
యెరుపెవ్వరివనియడిగే। అనికృష్ణుడు పలుకగనూ వినిరుక్మిణి నవ్వ
చునూ। కస్తురికన్నా యెరుపూ కమలనాభా మీకరమూ। కస్తురిక

న్నా మొరపని కడుహాస్యము చేయుదువా। తాజన్మించేటప్పుడుమ
ధురలోపలానింకా। తల్లికితండ్రికి వేసిన సంకెళ్లప్పుడువిడెనూ। పు
ట్టితియీధరలో పల పురుషుడనై మీకొరకూ। కష్టజాతులకూ నే
ల్లా గతులెల్లాగనపడగా। తనుతండ్రీ వసుదేవుడు తానుతోడుకు
రాగానూ। రేపల్లెవాకిటనూ యశోదకడనున్నా యోగమాయను
నీతెమ్మని తాబంపెను శౌరితానూ। రాపచెట్లప్పుడు గదలెను గార్ద
భమప్పుడు గూసే। కాపున్నవారంతా కంసుని కెరిగించిరిగా। ఆ
మాటలు వినికంసుడు ప్రాణమ్ములుమూర్ఛల్లే। తాబడ్డా మూర్ఛలు
తనలోనే తెలుసుకొని। తలముడివిడిపోగానూ ఖడ్గము చేబట్టుకొనీ।
పురిటింటికి జేరగ తావచ్చెను కంసుండపుడూ। వచ్చినకంసుని జూచీ
వసుదేవీ యిట్లనెనూ। అన్నరోవినరాయిది ఆడచిన్నది గదరా।
మొగశిశువూ కాదుగదా నినువధియించే కొరకూ। అని చన్నున
బాలిచ్చుచూ కరమునదూకొనుచూ। అంతట వేకంసుడు తాబా
లిక చెయిబట్టీడ్చే। గిరగిర త్రిప్పాకాశముపాదుగున మొగరగ వేసే।
త్రుళ్లకు రామోరికంసా ఏలత్రుళ్లేవురయికనూ। నినుజంపెట వైరీ
రేపల్లెలో పెరిగేనూ। ఆపలుకులువినికంసుని ప్రాణమ్ములుము ఛిల్
ల్లే। కొంతతడవుకా మూర్చగొని తానప్పుడు దెలసే। పన్ను
గమేదుగుర్ని జంపితి పాపమునొడిగట్టుకుంటి। ప్రాణమ్ములకే నో
డితి నని కంసుడు తా వెడలే। అక్కడ వెడలీకంసుడు తననగరికి
యే తెంచే। పూతకినప్పుడుబంపెను భూకల్పునిజంపా। చన్నునవి
షముంచుకు నుతియించేను పూతాకి। రేపల్లెవాకిటనూ యశోదా
కడనున్నా। ఉయ్యాలాలోనున్నా చిన్నికృష్ణమ్మను జూసే। రావో
యీ నందకుమారా రావోయీ రత్నకుమారా। రావో రాజుల
హంసా గమ్మనుచును పూతాకీ। ఆపలుకులువిని కృష్ణుడు అతివేగ
మ్మునవచ్చే। ఒక్కగుక్కకే పూతకివిషములు గ్రుక్కటబట్టే। రెం

డో గ్రుక్కకు పూతకీరక్తము గ్రుక్కిటబట్టే। మూడో గ్రుక్కకు
పూతకి ప్రాణము గ్రుక్కిటబట్టే। గుటక గుటకలవిమూడూ గుట
కలుగా దిగమ్రింగే। పెనుకొండావలె పూతకి పెరటింటీలో బడె
నూ। కొట్టివేసిరీ పూతకనీ గొడ్డళ్లా పారంతో। రాసులుగా పోయిం
ప్చీ రేపల్లెవాకిటనూ। పచ్చన్నము దెచ్చియో బాలునికీ దిగదుడచీ।
బాలింతకిబోసీరె పర్వతమ్ములాపొడవూ। ఎర్రన్నము దెచ్చియో బా
లునికీ దిగదుడచీ। చూలింతకు బోతూరే చుక్కల్లా పొడవూ। నా। కం
సుడు బంపిన పూతకి కడు వేగమ్మునజచ్చే। దండిగ కంసుడు బంపె
నురకసుణ్ని వేగా। బండిరూపమైవచ్చే గుండెవిరగ దన్నితిన నె
నూ। పశువుల బ్రాపకుల గా చేటిబకుణ్ని జీరితిన నెనూ। పాలదొంగిల
గసితెల్లిరోలగట్టెనుమద్దులనూ। రోలీడ్చుకుమద్దులనూ కూలగదన్ని
తిన నెనూ। సత్తులు అంతరిక్షమ్మునపోవుచునుండగ బూచీ। ఆగాలిసోకి
ననూ ప్రాణమ్ములుమూర్ఛల్లూ। అటువంటీకాళిందిలో అవలీలగదిగ
నురికీ। కాళింగునిశిరసునూ కడునాట్యము చేయుదునే। కంటకిదుండ
గీడానీకాళింగుని తన్నపుడూ। కాళింగునిసతులంతా కడు వేగమ్ము
నవచ్చి। కానుకలిచ్చేను మేమూ కడు వేగనాధునివదలూ। మాకు
పెండ్లీ శాయవెమూ ప్రాణావల్లభుకూ। ప్రాణమిచ్చికావవేభక్తవ
త్సలాయనుచూ। నీవు జేసినదీ పెండ్లీ నికరమ్మూ భద్రమ్మూ। చిన్ననా
టిదీ పెండ్లీ మరి పెండ్లిగాదనిపలికే। కాళింగునిమదమణచి కడు వేగ
మ్మునఅతనీ। వారిధిబొమ్మని ద్వీపాంత్రమ్ములు బంపితిన నెనూ। దేవ
దేవమీమహాత్మ్యము తెలసీ తెలయక నేనూ। తెలసీ మీపాదా సేవ
లుగోరితి ననెనూ। ఆపలుకులువినిమీకడ కంపితినేవిప్రుణ్ని। అతి వే
గమ్మునరమ్మనిఅంపితినే విప్రుణ్ని। నాతిరో నీకేమైనా మనసులుకలి
గున్నానూ। నాగలోకమంతానూ సాధించీ తెచ్చేనే। ఇంతిరో నీకే
మైనా కోరికలుంటే జెప్పుమూ। ఇంద్రలోకమంతానూ సాధించీ దె

చ్చేనే। ముందురా మావతారములో మునుపడిగిన కోరికలూ। తమ్ముని పాడవులకిచ్చి చంపబంపితివీమీర నైనా। నాకేమీకోరికలూ లోకేశ్వర నాకీపుడూ। రాత్రిపాగలూ గూడుండుటమీతోడనె కోరికలూ। సతిపతులిద్దరు గూడుకు సంతోషమ్మున యుండ్రీ। నిద్రించెను శ్రీకృష్ణుడు నీరజాక్షితోగూడా। సత్యాంగనబంపిన చెలి సరగున తా చనుదెంచే। ముడచినపువ్వులు జారగ అలదినగంధము చెమర్చ। బెదరిన అలలేడి పిల్లావలె వచ్చితివేమే। ఏమికార్యమ్ములు నేడూ ఇందీవారాక్షీరో। నాతోటీ జెప్పావే నాతోడూనీడారో। అకటా యానివనమ్మా నానకిక యెక్కడి సంసారములే। చక్రధరుడున్నాడే అక్క రుక్మిణీ నగరానూ। ఉన్నాడే శ్రీకృష్ణుడు ఉభయమ్మూలాతోనూ। ఆపలుకులువిని చెలియూకు ప్రాణమ్ములుమూర్చిల్లే। తరుణి తదువుకా మూర్ఛకొని తానప్పుడు దెలసే। ఎంతో ధర్మావతిరుక్మిణి అనిలోకులు మెన్నుదురూ। నాకు దెలసును రుక్మిణి నైజము లప్పలుకులునూ। మత్తిల్లి శ్రీకృష్ణుడు మందుల లోపల కిచ్చి। మత్తైనామీద భ్రమలూ వరచెనె గోపాలుండూ। పున్నమవెన్నెల కాయగపొన్నలగున్నలనీడా। తిన్ననిస్వరమునన ప్పుడుకిన్నెరమీటుచు మెరయా। కలకంఠుమతనతోడా। అలసీ మెలసున్నట్టూ। కలగన్నట్టాయగదే అలనాటీ ప్రేమాలనూ। అతిదుఃఖమ్ముతో భామా భూషణమ్ములుసళ్లించీ। మైలవస్త్రమ్ములుగట్టెను మత్సరంబులాతోనూ। పూరింటిలోనొకా కీలడుగూ మంచమునా। అలకా గృహాముల కేగీ పవళించెనుసత్యాంగన్నా। అక్కడ రుక్మిణినగరిలో అతివలందరును గూడీ। కనక కసువులూ దుడచిరి కలయగ కస్తురి జల్లీ। ముత్యాల ముగ్గులు బెట్టిరి మందగమన లందముతో। రాజరాజ్యములానుంచీ రాజఋషులూ దేవఋషులూ। తొల్లైనబ్రహ్మ

ఋషులూ భూపతులూ యేతెంచ్రీ। హేమాష్టగుండంబులుతవ్వి రివు
ష్ప్రగ విప్రులుతమరూ। ఘృతమునకుండలునిలిపిరి కడు వేడుకతో డు
తనూ। సన్నబియ్యపాగో నెలురాసులుగాబోయించ్రీ। శ్రీకృష్ణుడు
యేడమచూ అటిగనువసుదేవుండూ। ఏవేళా శ్రీకృష్ణుడు వేలా స్త్రీల
తోనుండూ। ప్రియముతో పిన్నలపెద్దలపిలిపిస్త్రీనియపకీర్తి। బాలుని
తో సంసారముచేసుటఇదితప్పనెనూ। ఆపలుకులువిని చెలులూ అ
తిభయపడుచునువెళ్ళే। మేలిమైనకనకంపుమేడలదరికితెంచీ। లే
చిరి కృష్ణా లెమ్మని చెలులందరు లేపగమూ। కల్లినుసుముచునులేచె
ను కడు వేడుకతోనూ। చప్పుడు గాకుండా తనసతిదాయకుయే
తెంచీ। తొడ చరిచీ తెనసతినీ లేలెమ్మనుచును లేపీ। సిరులాలికే
ముఖమునను చెలువాడగ తీవీసీ। దటదట నడచిన రుక్మిణి చూచి
నొయ్యా కృష్ణుండూ। నాతిరో స్త్రీలకునెల్లా మెల్లగ నడువగవలె
నూ। గర్భిణిస్త్రీలకు నెల్లా కదలక నడువగవలెనూ। కొడుకూ
కోడలుయిద్దరు మేడమెట్లు దిగిరాగా। కన్నులపండువలా వసు
సుదేవుడు దేవకికి। పనివారల బిలపించీ సవతుల తోడితెమ్మనెనూ।
ఆపలుకులువిని చెలులూ ఆనందముపడుతూనూ। అక్కడవెడలీ చె
లులూఅతిసంభ్రమముతోడుతనూ। సత్యాంగనఅయినట్టి సత్యాంగ
నవగరికివెళ్ళీ। అక్కరో విన్నవమ్మా మనఅక్కకుసీమంతములూ। కా
యగవలెనని కృష్ణులు తమురాలంపెనువేగా। అక్రూరునినగరికివిం
దులఆరగింతమనివెళ్ళీ। మానుబాంకించీ ముల్పుడువనజాక్షుడు తా
వెళ్ళే। అటువంటిశ్రీకృష్ణునిఅతడేలారాలంపూ। అక్కరుక్మిణిలం
పిందనిపలికెనుసత్యాంగనతానూ। కోపముతో కృష్ణునిమీదను కోపించీ
రానననూ। నీవు రాకుంటే మేలని తరుణులునవ్వుచుదనిరీ। అక్క
డవెడలీచెలులూఅతిసంభ్రమముతోడుతనూ। రాధాంగనమైనట్టి రా
ధాంగననగరికివెళ్ళీ। అక్కరో విన్నవమ్మా మనఅక్కకు సీమంతము

లూ। శాయగవలెనని కృష్ణులుమిము రాలింపెను వేగా। ఆపలుకులువిని
రాధా ఆనందముతో దుతనూ। పలువిధభూషణములు శాశృంగా
రించెను వేగా। అక్కడ వెడలీచెలులూ అతిసంభ్రమము తోడుతనూ।
భద్రాంగనమైనట్టి భద్రాంగననగరికి వెళ్ళి। అక్కరోవినవమ్మా మన
అక్కకు సీమంతములూ। శాయగవలెనని కృష్ణులు మిము రాలింపెను
వేగా। ఆపలుకులు వినిచెలియా అతిసంభ్రమముతో దుత్రనూ। అతివతెనా
భరణమ్ములు వేగాయలంకరించుకునీ। జిలుగుబంగరూపోకా చీరెగ
ట్టైను వేడుకతో। అక్కడ వెడలిచెలులూ అతిసంభ్రమముతో దుతనూ।
మిత్రవైనట్టి మిత్రవిందనగరివెళ్ళే। అక్కరోవినవమ్మా మనఅక్క
కు సీమంతములూ। శాయగవలెనని కృష్ణులు మిము రాలింపెను వే
గా। అక్కడ వెడలీచెలులూ జాంబవతినగరికి వెళ్ళి। అక్కరోవినవ
మ్మా మనఅక్కకు సీమంతములూ। శాయగవలెనని కృష్ణులు మిము
రాలింపెను వేగా। అక్కడ వెడలీ చెలులూ కాళిందీనగరికివచ్చీ। అ
క్కరోవినవమ్మా మనఅక్కకు సీమంతములూ। శాయగవలెనని కృ
ష్ణులుమిము రాలింపెను వేగా। అక్కడ వెడలీచెలులూ సూదంతీనగ
రికివెళ్ళి। అక్కరోవినవమ్మా మనఅక్కకు సీమంతములూ। శాయగవ
లెనని కృష్ణులు మిము రాలింపెను వేగా। అక్కడ వెడలీచెలులూ అ
తిసంభ్రముతోడుతనూ। పదియరువేలా స్త్రీలకు చెప్పిరి వేడుకతో
నూ। అక్కలార వినరే మనఅక్కకు సీమంతమ్మూ। శాయగవలెనని
కృష్ణులుమిము రాలింపెను వేగా। ఆడేట్‌సౌగటాలూ అతివలనేత్రా
మసిరీ। అతివలుయాభరణంబులు యలంకరించుకు వేగా। జిలుగుబం
గరూపోకా చీరెలుగట్టిరి వేడుకతో। పలువిధభూషణములుసౌగ
సుగశృంగారించీ। పళ్ళుఫలమ్ములు బంగరుపళ్ళెరములనుంచుకునీ। క
దలిరిపదియరువేలూ కడు వేడుకతోడుతనూ। కృష్ణునిపట్టపురా ణు
లు పదియరువేలాకుగురూ। నడువగ రజము ధూళీ దినకరు క

లయగగప్పే। పగలేలస్త్రాయయమూఆమెమయిది యేమనెనూ। ఆ
శ్వర్యమ్ములుబమచూఆకాశముబజూచిరి। కృష్ణునిపట్టపురాణులు
పదియరువేలారుగురూ । నడవగ రజములధూళీ దినకరు గలయ
గగప్పె। సీమంతపుహోమమ్ములువేల్పేటీ చోటికినీ। కదలిరిపదియ
రువేలూ కడువేడుకతోడ తనూ। శ్రీకృష్ణుడుశ్రీరుక్మిణి జలకమ్ములు
యాడగనూ।గంధమ్మూకస్తూరీకాంతలునలుగిడుదురూ। సుగంధిజ
లములరుక్మిణీదేవికి జలకములార్చ్రి। నిండువన్నెతల్లొత్తిరి నీరజా
క్షికివేడుకతో। బంగరుపట్టుపీతాంబరముకట్టనిచ్చిరి వేడుకలా। సఖ
యకుతలకురులార్చిరి సంపెంగాపిరులానూ । బంగరు మొగలీరేకు
ల పటుసవరపు కొప్పికిరీ। ఇరుగడలా సూర్యాచంద్రాదుల నమ
రగసిలిపి। హరిశ్చంద్రాముత్యాలాబొట్టునుమెరయగనుంచ్రి। కెళ్ళం
చిన ముత్యాలూ బావిలీలు మెరయగనూ। శశిపువ్వు మెరగనుం
చెనుచంద్రవదనవేడుకతో।మూపునతీగెలుబెట్టెనుమగ్గరాలువేడు
కలా। ఒడ్డాణమ్ములుబెట్టెను వైడూర్యమ్ములు మెరయా। ఒత్తులుభు
జకీర్తులుబెట్టెను వైడూర్యమ్ములు మెరయా। పాదమునందెలుబెట్టె
ను పాదపట్టమ్ములు మెరయా। నెలమగులపిల్లాళ్ళూ నవముద్రిక
లుమ్రోయగనూ। చిటికెనవ్రోద్దులు బెట్టెను శ్రీరుక్మిణితనవ్రేళ్లా।
పంచరత్నమ్ములభటువులు పంకజాక్షి ధరియించీ। కస్తురితిలకము
దీర్చెను కమలాక్షీతన నుదుటా। సోగకన్నులా సన్నపుకాటుకల
మరగదీర్చ్రి। చేడెకు చంద్రాకాపీరవికె తొడగిరీ వేడుకతో। శృం
గారమ్ములుజేసిరి శ్రీరుక్మిణి దేవికినీ। సీమంతపు పీటలపైగూర్చుండా
తమరుంచ్రీ। పల్లుఫలమ్ములురుక్మిణిదవడినింపితిసవతులునూ। హాస్యం
బులవారెల్లా హాస్యమ్ములు చేయుదునూ । పరిహాస్యంబుల వారూ
గోపాలుని తమరపుడూ । మంగళహారతు లిచ్చిరి మగువలు గో
పాలునికి॥

మంగళహారతి.

అంగనాలు ముద్దు శృంగారమిందనీకు। సంగాతిగామెంతో రం
గామూనా। కొంగుబట్టిచిన్నా గోపికాలిండ్లాలో। దొంగాతాన
ముకాయా దొరవారా శ్రీకృష్ణా॥ మంగాళం మంగాళం॥ ముద్దు
లకృష్ణా మంగాళం మంగాళం॥ అంచియానావాలూ పొంచీయి
ల్లాదొచ్చి నేననచూవచ్చి। మంచీపాలాకడవా అంచూవోటాబట్టి।
వంచూకూతాగినా వరదూడవా కృష్ణా। మంగాళం మంగాళం॥
ముద్దులకృష్ణా మంగాళం మంగాళం॥ పాలూమీగాడంతా చాలా
మూతికి రాసి। వేలూజూపీ దానీగేలూ జేసీ। చూలూ నిల్పి చిన్ని
బాలూమగలడానీ కోలాహలమూ కాయా గోపాలా శ్రీకృష్ణా॥
మంగాళం మంగాళం॥ ముద్దులకృష్ణా మంగాళం మంగాళం॥ ఇ
ల్లూజొచ్చీ గొల్లా యిండ్లాపై పూలచెండ్లూ వేసీ పాలుష్టా
బట్టి కళ్ళూచూపీ వెన్నా కడవాలన్ని పెరుగూదొల్లాబాడచీనట్టి
దొంగాపురా కృష్ణా॥ మంగాళం॥ పీటాలెత్తూబెట్టి పెరుగూ కుం
డకుచిన్ని తూటూబాడచీ క్రిందా దోసీలొగ్గి। సూటీగానూ గూ
డీ సుదతూలాయిండ్లాలో నేవైనా క్షీరాబ్ధి సిలయూడందురు కృ
ష్ణా॥ మంగాళం మంగాళం॥ రాచాకొలులచె రమణూల గొందరి
నీ భామాబంధించీ వనమందూ తిరుగుచుమూ। వాసీగానూగూడి వ
లువాలు కొందరివి మోసా బుచ్చీవట్టి ముద్దూలా శ్రీకృష్ణా॥ మం
గాళం మంగాళం॥ చెట్లాలోపలనిలచీ బాళ్లైకోకలుబూనీ చెట్లా
కెగి। అబ్బేరమ్మనిపిలచీ అతివాలా నీవలుదు కొట్లాకొర్పినట్టి గో
పాలా శ్రీకృష్ణా॥ మంగాళం మంగాళం॥ ముద్దులకృష్ణా॥ మంగాళం॥

మంగళహారతులిప్పిరి మగువలు గోపాలునికి। సత్రాజిత్తుని పు
త్రిక సత్యాంగన మేదనిరి। కోమలి శ్రీకృష్ణునిపై గోపించీ రానవా
మా। కొడుకూబక్క డెగానీ కోడళ్ళూ పెక్కండ్రూ। నగధరుని

శృంగారము నగరం తాసింఢినదీ। ఇందరు యింతులలో పల రూపసి యెవరని పలికే। నెమత్రైనాకొప్పాది నెమలీపురికుంచాదీ। వెనుక కులంగారూ చిత్తరవులుగలిగినదీ। తెనభారపుపలుకులకూ తరుణీ ంగో నైయుందూ। కోమలిరుక్మిణి చక్కనిదని పలికెను కృష్ణుం డా। ధనటంకంబులుకొన్ని ఘనరత్నంబులుకొన్ని। బంగరు తబుకులతో నూ పంచిబెట్టించెను రాజూ। కన్యాదానంబులకూ కడులేనివస్త్రవ లూ। బంగరుతబుకులతోనూ పంచిబెట్టించెను రాజూ। భూదానం బులు కొన్ని గోదానంబులు కొన్ని। వేడుకతో వసుదేవుడు చే యించెను తానపుడూ। వచ్చినవారికెల్లా పాకంబులు చేయిం చే। అప్పమ్ములు అతిరసములు బొబ్బట వటచిటిబూర్లూ। గొప్పప్ప డమ్ములు మొదలుగ వండెను దేవకీదేవి। వెన్నప్పమ్ములు మంచిమను గుప్పూవులాతోనూ। వచ్చినవారికెల్లా పాకంబులు జేయించే। ఎల్ల రాజ్యంబులనుంచీ యేతెంచిరి భూపతులూ। వేడుకతో గోపా లుని బంతులుసాగించిరిగా। దివ్యాన్నమ్ములు పెకూర పిండివంటలు కూరగాయలనూ। పచ్చళ్ళూ మొదలయినా పంచభక్ష్యపరమాన్న ములూ। దధిమధుఘృతసూపమ్ములు వడ్డించిరి యింతులనూ। ఆర గించివారెల్లా హస్తంబులు గడుగుకునీ। పాలువెయ్యిస్తంభములా మేడలలోకి తెంచ్చీ। చిరిచాపలూమంచీ రత్నకంబళ్లూ బరపించ్చీ। సవతులనందరినీ తా కూర్చుండగనియమించే। కర్పూరపు వీడెమ్ము లు కాంతలకూ యిప్పించే। మణిరత్నంబులు కొన్ని మణిహారంబు లుకొన్ని। మేలిమైన చీరెలతో కట్నమ్ములు యిప్పించే। కట్నంబులు అందుకునీ కాంతలు సంతోషమునా। పుత్రుడు గలిగినవాటికి అ కటా వత్తుము అనిరీ। సీమంతము జూడగనూ కన్నులకరువులు దీ రే। సంతోషమ్ములు దాకూ సెలవులు యొసగవె అనిరీ। సెలవులు లిచ్చునుచెలులూ ఆనందముతో దుతదూ। అందరు గూడుకు తమ।

తమ గృహములకే చనుదెంచ్రీ। పంకజాక్షి రుక్మిణి తన పతికడ
కూ చనుదెంచే। సత్రాజిత్తుని పుత్రిక సత్యాంగన యలిగినదీ। ప
చ్చలపతకము లిచ్చెద పరమాత్మా మీకనెనూ। భామామణిరో స
త్యాభామకు అలకలుదీరవు। పాషాణముఅసత్యాభామామణికో ప
మ్మూ। భామకు అలుకలుదీర్చా అదినాతరమే గాదూ। నక్షత్ర కంఠ
మాలా సగముశృంగారముదీసీ। పంకజాక్షిరుక్మిణితనపతిచేతికివం
దిచ్చే। మెచ్చుచుకోమలి గుణములనవ్వుచు గోపాలుండూ। సాలు
వెయ్యిస్తంభాలా మేడలదరికే తెంచే। తాళాలూతప్పెట్లూ దరు
వులు మ్రోయగ లేదూ। అలగినదోసత్యాంగన అనుచునుగోపాలుం
డూ। కీరములే పలుకావూ కోవిలలేమయ్యావూ। హంసలు అందం
దాడవు అనుచునుగోపాలుండూ। శృంగారము వెలుబల్లా నపుర్చ
[illegible] శ్రీకృష్ణుండూ। అతివను వెదకా డగ్గను మధుసూదనుడప్పూ
డూ। ఇంతులార మిమ్మేలెటి ఇంతేదనియడిగినదూ। [illegible]
డా పోయెనాయని పలికిరిచెలులంతా। ఇందరు ఇంతులనేలుట ఇ
దికీడనెకృష్ణుండూ। అతిడగుశ్రీకృష్ణుడుఅతిడగుశ్రైబలికే। ఆప
లుకులువిని చెలులూ అతిభయపడుచూవచ్చి। వాచానామేమెరుగ
ముచెయిసంజ్ఞలమాపించే। పూరింటిలోనాక్కాకీలడుగూ మంచ
ముపై। అలకగృహంబున కేగీ సత్యాంగన బవళించే। తలుపు
క్రిందపామాయీ సర్వేశుడు తావెళ్లే। ఇంతిచేతి వీవనమా పుచ్చు
కుతానేవిసరే। ఇందాకాలేనివింతా యీవింతా వాసనలూ। విం
తవాసనలకు ముసుగూ తొలగించీ తా జూచే। హరియని తెలసీ
భామామళ్లీ ముసుగులుబెట్టే। యింతకన్నా రుక్మిణికీ యేమిచను
వులు యిచ్చేనే। పదిమందిదాసీలేపణతిరుక్మిణినగరా। పదివేల దా
సీలే పంకజాక్షినగరా। నవరత్నపు భూషణమ్ములు నాతిరోసీగడ
పలనూ। కోమలిరుక్మిణి దేవికి భూషణమ్ములు సహాలేవే। బంగార

వు మేడా లేపసి కిమిద్దె లేకోన్నీ। సర్వరాజ్యవైభోగము సతినీ వాడ
నెనేనూ। మంగళవతులైనట్టీ మగువలకల్లానివుడూ। శృంగారము
మొన్నడునూ చెదిరుండగ రాదనెనూ। కలవరేకుల బోలెటి కలికి
రోసీకన్నులకూ। కాటుకకన్నులనీరూ గారుట యిదియేమనెనూ।
ఆపలుకులువిని చెలియా అతిదుఃఖమ్మునబలికే। అక్రూరుడనగరికివిం
దులు ఆరగింతుమని వెళ్లీ। మనుబొంకించీ వేగావనజాక్షా దిరువె
ళ్ళీ। అక్రూరుడెసతియూ మొన అతివేగమ్మునమీకూ। అక్రూరుడె వ
సియూడెటి నడు ఇక్కడ నడిగితిరో। ముందుగచెలులకు లంచము
యివ్వక నే మోసపోతీ। ఏకాంతపు గృహములకూ యేగితినీ య
నెనూ। పచ్చలపతకము దెస్త్రీని పంకజాక్షిరో చూడే। అందుకనీ ఆ
భామా ఆనందము బడుచూనూ। సతిపతులిద్దరు గూడుకు సంతో
షమ్మునమంత్రీ। నిద్రించెను శ్రీకృష్ణుడు నీరజాక్షియు వేడుకతో
అక్కడవసుదేవకి తన ఆత్మ చెలుల బిలచుకునీ। కాంతలో మన రు
క్మిణికీ నవమాసమ్ములునిండే। శ్రీకృష్ణుడు లేడాయెను తోడుకురమ్మ
నిపలికే। సత్యభామనగరికినీ సరగునతమరే తెంచీ। నిద్రించీ యున్న
ట్టీ నీరజాక్షునిపాడగాంచీ॥

మేలుకొలుపులు.

బంగారూచెంబుతో పన్నీరుబట్టూకూ పణతిరుక్మిణివచ్చె మేలు
కో॥ రంగైనా పావలూ కొంగేలాబూనూకూ రమణిసత్యాతోనూ।
మేలుకో। దంతాకాష్ఠమూబూనీ తామూరాసాక్షి మూదంతివచ్చిన
దయ్యా మేలుకో। అంతాకు ముస్నూరూకూలా బట్టుకు జాంబావం
తూని సుతవచ్చె మేలుకో॥ అందామైనా నిలువుటద్దామూ గొని మి
త్రావిందా వచ్చినదయ్యా మేలుకో। పొందుగా కస్తూరీభరిణాబట్టు
కు కాళిందీవచ్చిన దయ్యా మేలుకో॥ సూటీగానీపైనీ పాటాలూ
చాటూతూ సూభద్రా వచ్చినదయ్యా మేలుకో। వాలాయముగ

తాంబూలాములట్టూకూ రాధాంగీవచ్చినదయ్యా మేలుకో॥ ము చతూకో ఏతేవా యింపుమా శ్రీలక్ష్మీవచ్చినదయ్యా మేలూకో। పది యరూ వేలా గోపికలెల్లాసాగటాలాపాళీ దెచ్చున్నారూ మేలుకో। మేలూకో యశోదా నందాకుమారాకా మేలూకో శ్రీకృష్ణా మే లూకో। మేలూకో దయతోడా వేకా గావచ్చేనూ తెల్లావారా వచ్చే మేలుకో॥

అని కాంతలులేపగనూ వినికృష్ణుడు వేడుకతో। కాంతలవద్దకువ చ్చేను కడుసంభ్రమముతో దుతనూ। శ్రీరుక్మిణినీకూడగ వేకలాయె నూ శ్రీకృష్ణా। వసుదేవుడు దేవకి మిరు రాలంపెనుమన్నెనూ। సం తోషమ్మునకృష్ణుడుసతితైనను చెప్పకనూ। ఆనందమ్మునకృష్ణుడు అ తివేగమ్మునవచ్చే। నవమాసమ్ములునిండెనునాతిశ్రీరుక్మిణికి। పంకజా క్షిరుక్మిణికి బాలుడుకానుదయించే। దశదినమ్ములూ గడచెను దేవ కిమజ్జనమార్చే। పగడుమీదభారసాల చేసెనె వసుదేవుండూ। మ న్మధుడనుచునువారూ మరినామమునిడిరిగా। భూదానమ్ములుకో న్నిగోదానమ్ములుకోన్ని। అశ్వదానమ్ములుకోన్ని వరుసగజేసెనెరా జా। కన్యదానమ్ములకూ కడులేనీ వస్తువ్రలూ। బంగరుతబుకులతో నూ పంచిపెట్టించెనె రాజా। వచ్చిన వారందరికీ పాకమ్ములు జే యించే। అప్పమ్ములు అతిరసములు ఒబ్బుగ వటిటిటబూరెలు। గా ర్పప్పడమ్ములు మొదలుగవండెను దేవకిదేవి। వెన్నదురుగు వెన్నప్ప ను వాలుగుత్రులాతోనూ। వేడుకతో గోపాలుని బంతులనూ వ డ్డించ్రే। దివ్యాన్నమ్ములు పెరూ్యపిండివంటలుకారగాయలనూ। ప ప్పుకూ్ర మొదలయినా పంచభక్ష్యపరమాన్నములూ। దధిమధుఘృ తసూపమ్ములు వడ్డించిరి యింతులునూ। ఆదధిఘృతసూపమ్ములు వ డ్డించిరి ఇంతులునూ। అరగించివారెల్లా హస్తములాగతానుకునీ। కర్పూరవిడెములూ కడువేడుకతోనిచ్చిరిగా। అతిసంభ్రమముతో

మతనూ అందరుతమగృహములకే తెంచ్రీ। శ్రీరుక్మిణిసీమంతము పాడినవారికినెల్లా । విన్నవారికినెల్లా విష్ణులోకమూ గద్దనేనూ। శ్రీరుక్మిణిసీమంతము పాడినవిన్నాగానీ। స్త్రీలకు పుత్రులుగలుగుదురని శ్రీకృష్ణుడుతాబలికే॥

శ్రీరుక్మిణీదేవి సీమంతము

సంపూర్ణము.

ప్రకటన.

విక్రయమునకు సిద్ధముగానున్న పాటల పుస్తకములు.

౧	కుశలవచరిత్ర (కుచ్చెలకథ)	౦-౬-౦
౨	లంకాయోగము.	౦-౨-౦
౩	గుహ, భరతులఅగ్నిప్రవేశము.	౦-౨-౯
౪	పట్టాభిషేకము, సీతసురటి.	౦-౩-౦
౫	లక్ష్మణజీవరనవ్వు, ఊర్మిళాదేవినిద్ర.	౦-౨-౬
౬	సీతసమర్త.	౦-౧-౦
౭	సీతయానవాళ్లు.	౦-౧-౦
౮	శ్రీకృష్ణునిచల్దులు.	౦-౧-౦
౯	చిలుకరాయభారము. ...	౦-౦-౬
౧౦	రుక్మిణీదేవి సీమంతము. ...	౦-౧-౦

౫, ౬, ౭, ౮ నెంబర్లుగలపాటలు తయారగుచున్నవి. కొంచెము రోజులలోనే విక్రయమునకు సిద్ధముకాగలవు.

ఈపుస్తకములు వాల్యూపేబిల్ గా తెప్పించుకొనువారికి రెండణాలు జాస్తి అగును.

కావలయువారు విశాఖపట్టణనివాసులగు మ॥ రా॥ పోతాప్రగడ చలంపంతులుగారిపేర వ్రాసి తెప్పించుకొనవలయును.